# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 132 గుంటూరు, గురువారం 22- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## రాష్ట్రంలో ఇజ్రాయెల్
# పారిశ్రామిక క్లస్టర్



**అమరావతి, జనవరి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదనకు ఇజ్రాయెల్ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి సాంకేతిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చింది. దావోస్ ఆర్థిక సదస్సులో మూడో రోజు బుధవారం ఇజ్రాయెల్ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి నిర్ బర్కత్, ఈ దేశ ట్రేడ్ కమిషనర్ రోయ్ ఫిషర్, ట్రేడ్ మిషన్ ప్రతినిధి షిర్ స్లట్కీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం, సువిశాల సముద్రతీర ప్రాంతం, అందుబాటులో ఉన్న ఓడరేవులు, విమానాశ్రయాలు, యువతలో సాంకేతిక పరిజ్ఞానం, సహజ వనరులు వంటి అంశాల గురించి ఇజ్రాయెల్ మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో యూఏవీ డ్రోన్ తయారీ, తీర ప్రాంత గస్తీ, వ్యవసాయ రంగంలో వినియోగానికి డ్రోన్ల తయారీ సాంకేతికతపై చర్చలు జరిగాయి. డీశాలినేషన్, పారిశ్రామిక అవసరాల కోసం వ్యర్థ జలాల రీసైక్లింగ్, సాంకేతికతపై సహకారం అందించడంపైనా చర్చించుకున్నారు. జపాన్, కొరియా పారిశ్రామిక క్లస్టర్ల తరహాలో ఇజ్రాయెల్ కూడా రాష్ట్రంలో ఒక పారిశ్రామిక క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలని ఆ దేశ మంత్రి బర్కత్‌ను చంద్రబాబు కోరారు. ఈ ప్రతిపాదన పట్ల బర్కత్ సానుకూలంగా స్పందించారు. కట్టుదిట్టమైన సైబర్ సెక్యూరిటీ నగరంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు ఇజ్రాయెల్ సాంకేతిక సహకారం అందించడంపైనా చర్చ జరిగింది. సాంకేతిక సహకారం అందించడానికి ఇజ్రాయెల్ మంత్రి సూత్రప్రాయంగా అంగీకరించారు. యూఏఈ విదేశీ, వాణిజ్య మంత్రితో భేటీ

ఏపీలో దుబాయ్ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ విదేశీ, వాణిజ్య మంత్రి థాని బిన్ అహ్మద్ సానుకూలంగా స్పందించారు. సీఎం చంద్రబాబుతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరువురూ పలు అంశాలపై చర్చించారు. అగ్రిటెక్, ఫుడ్ టెక్, ఆక్వా టెక్‌తో పాటు ఫుడ్ పార్కులు, ఎయిర్ పోర్టులు, రోడ్డు, రైలు నెట్‌వర్క్ ఏపీలో విస్తృతంగా ఉన్నాయని చంద్రబాబు వివరించారు. వీటితో పాటు జాతీయ పారిశ్రామిక కారిడార్లు కూడా రాష్ట్రంతో అనుసంధానమై ఉన్నాయని వివరించారు. యూఏఈకి చెందిన డీపీ వరల్డ్, షరాఫ్ గ్రూప్, ట్రాన్స్ వరల్డ్, ఏడీపోర్ట్స్, యాడ్‌నాక్ లాంటి కంపెనీలు ఏపీలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఏపీ నుంచి ఉద్యాన, ఆక్వా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేసే అవకాశాలు పరిశీలించాలని కోరారు. యూఏఈ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు మంచి అవకాశాలున్నాయన్నారు.

2 లో



## పరిశ్రమలకు ఆంధ్రా
# అనుకూలం

**అమరావతి, జనవరి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో రాష్ట్ర మంత్రి లోకేశ్ బుధవారం పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, సమకూరుస్తున్న వసతులను వివరించారు. సుదీర్ఘ కోస్తా తీరం, పోర్టులు పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఉంటాయని చెప్పారు. పోర్టులకు అనుసంధానంగా ఉండే ఏపీ పారిశ్రామిక నోడ్‌లలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. జెరా గ్లోబల్ సీఈవో యుకియా కానితో లోకేశ్ భేటీ అయ్యారు. గ్రీన్ అమ్మోనియా తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆయన్ను కోరారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, జపాన్, ఇతర ఆసియా మార్కెట్లకు లోకార్బన్ అమ్మోనియా సరఫరా చేయడానికి రాష్ట్రంలో మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులు ఉపయోగపడతాయని చెప్పారు. ఈ మౌలిక సదుపాయాలను ఉపయోగించుకుని సమీపంలోని గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని యుకియా కానికి లోకేశ్ సూచించారు. పారిశ్రామిక వినియోగదారులకు అవసరమైన క్లీన్ ఎనర్జీ కోసం రాయలసీమలో సౌర, పవన హైబ్రీడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని కోరారు. పునరుత్పాదక ఇంధన వనరులు, లిక్విడ్ నైట్రోజన్, లోకార్బన్ అమ్మోనియా తయారీకి అనుకూలంగా ఏపీ ఉంటుందన్నారు. అమ్మోనియా యాంకర్ పరిశ్రమలకు ఏపీ అనువైనదన్నారు. థర్మల్ ప్లాంట్లలో అమ్మోనియా కోఫైరింగ్ ను పరిశీలించడానికి పైలట్ ప్రాజెక్టును చేపట్టాలని సూచించారు. యుకియా కాని మాట్లాడుతూ.. భవిష్యత్తులో క్లీన్ ఇంధన దిగుమతులకు మద్దతు ఇవ్వడానికి భారత్‌లోని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చెయిన్‌లను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

## ప్రజారోగ్యంతో జగన్
# చెలగాటం



**అమరావతి, జనవరి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** అధికారంలో ఉండగా వైసీపీ అధినేత జగన్.. ప్రజారోగ్యంతో చెలగాటమాడారని, ఇప్పుడు మాత్రం మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నప్పుడు అన్ని వ్యవస్థలతోనూ ఆడుకుని, ప్రజల ప్రాణాల్ని ఫణంగా పెట్టారని ధ్వజమెత్తారు. చెప్పిన అబద్ధాన్నే మళ్లీ మళ్లీ చెప్పడం జగన్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. గంటల తరబడి మీడియాతో మాట్లాడుతూ.. ఆత్మస్తుతి పరనిందలతో కాలం గడుపుతున్నారని, ఐదేళ్లు రా(ష్టాన్ని అందినకాడికి దోచుకుని, ఇప్పుడు నీతులు చెబితే ప్రజలు నమ్ముతారా? అని నిలదీశారు. రాష్ట్రంలో ప్రతి వెయ్యి మంది శిశువుల్లో 19 మంది ప్రాణాలు కోల్పోతున్నారని, గతంతో పోల్చితే మరణాల సంఖ్యను తగ్గించామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతి వెయ్యిమంది శిశువుల్లో 25 మంది ప్రాణాలు కోల్పోతున్నారని వెల్లడించారు. ఆసుపత్రుల్లో గర్భిణులకు, నవజాత శిశులకు అందుతున్న వైద్యం, ప్రసవ సమయంలో అనుసరిస్తున్న విధానాల్లోని లోపాలను గుర్తిస్తున్నామని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేలకు నో వర్క్.. నో పే!



**అమరావతి, జనవరి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఉద్యోగులకు ఏవిధంగా అయితే 'నోవర్క్.. నోపే'(పని చేయకపోతే.. చెల్లింపులు లేవు) చట్టసభలకు హాజరుకాని ప్రజాప్రతినిధులకు కూడా వర్తింపజేయాలని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్‌నవులో జరుగుతున్న అఖిల భారత సభాపతుల సమావేశంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు పాల్గొన్నారు. 'ప్రజల పట్ల శాసనవ్యవస్థ జవాబుదారీతనం' అనే అంశంపై అయ్యన్న మాట్లాడారు. ఉద్యోగులు విధులకు హాజరుకాకపోతే వారి వేతనాల్లో కోత పెట్టినట్లే, చట్టసభలకు హాజరుకాని ప్రజాప్రతినిధుల జీతభత్యాల్లో కూడా కోత విధించాలని సూచించారు. అప్పటికీ గుణపాఠం నేర్చుకోని ప్రజా ప్రతినిధులను మళ్లీ ప్రజాకోర్టులో నిలబెట్టాలని, దీనికోసం అవసరమైతే రాజ్యాంగాన్ని, ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించి ప్రజలకు 'రైట్ టు రీకాల్'(ఎన్నికను రద్దు చేసే) హక్కు కల్పించాలని సూచించారు. పారదర్శకత లోపించిన ఏ వ్యవస్థా ప్రజలకు జవాబుదారీ కాజాలదని, ఈ కారణంగానే మన రాజ్యాంగంలో శాసనవ్యవస్థను అత్యంత పారదర్శకంగా పనిచేసేలా రూపొందించారని అయ్యన్న పేర్కొన్నారు. శాసనవ్యవస్థలో ప్రతి పనీ ప్రజలకు తెలిసే జరుగుతుందని, అందుకే శాసనవ్యవస్థను అద్దాల మేడతో పోలుస్తారన్నారు. అయితే, కొందరు శాసనసభ్యులు తమ విధులను నిర్వర్తించకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. ఏపీ విషయానికే వస్తే 2024 ఎన్నికల తర్వాత శాసనసభకు ఎన్నికైన సభ్యుల్లో కొంత మంది ఒక్క రోజు కూడా సభకు రానివారు ఉన్నారని, అది చాలదన్నట్లు సభకు హాజరుకాకపోయినా వారిలో కొందరు క్రమం తప్పకుండా వేతనాలు, భత్యాలు తీసుకుంటున్నారని తెలిపారు. సభాపతిగా ఇది తనకు ఎందో వేదన కలిగిస్తోందన్నారు. ఇలాంటి అనైతిక ప్రవర్తనతో ప్రజల దృష్టిలో చులకన అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా అనైతిక వ్యవహారశైలిని నిషేధించే నిబంధనలేవీ లేవు కాబట్టి, ఈ విషయంలో తమకొక మార్గం చూపించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను అయ్యన్నపాత్రుడు అభ్యర్థించారు. కాగా, మాతృభాష తెలుగులో ప్రసంగించిన అయ్యన్న పాత్రుడును పంజాబ్ శాసన సభ స్పీకర్ కుల్తార్ సింగ్ సంధ్వాన్ సభా ముఖంగా అభినందించారు.

# దావోస్ ప్రపంచ ఆర్థిక ఫోరంలో ట్రంప్





**దావోస్: జనవరి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** యూరప్ సరైన దిశలో వెళ్లడం లేదని, తన పాలనను చూసి యూరప్ నేర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరం వార్షిక సదస్సులో ఆయన మరోసారి అమెరికా ఫస్ట్ నినాదాన్ని గుర్తుచేస్తూ, అమెరికా అభివృద్ధి చెందితే ప్రపంచం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. అమెరికాలో ద్రవ్యోల్బణాన్ని తగ్గించామని, వాణిజ్య లోటును 77 శాతానికి తగ్గించామని ట్రంప్ చెప్పారు. అమెరికాకు 200 ట్రిలియన్ డాలర్ల ఎగుమతులు వచ్చాయన్నారు. గత ఏడాది స్టాక్ మార్కెట్లు కూడా రికార్డు సృష్టించాయని పేర్కొన్నారు. తన పాలనలో అమెరికన్లు సంతోషంగా ఉన్నట్టు చెప్పారు. అమెరికాను ప్రపంచానికి గ్రోత్ ఇంజన్‌గా అభివర్ణించారు. ఎంతో అందమైన దావోస్‌లో అనేక మంది వాణిజ్య ప్రముఖులు, మిత్రులు, కొద్దిమంది శత్రువులను కలవడం సంతోషంగా ఉందిc

2 లో

# వసంతరాయలు కుటుంబాన్ని పరామర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**కృష్ణా: జనవరి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రోడ్డు ప్రమాదంలో చనిపోయిన జనసేన కార్యకర్త వసంతరాయలు కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. పవన్‌తో పాటు ఎమ్మెల్యేలు కాగిత కృష్ణ ప్రసాద్, మండలి బుద్ధప్రసాద్, రామకృష్ణ, వికృర్తి శ్రీనివాస్.. వసంతరాయలు ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. జులైలో వసంతరాయలు రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. కుటుంబసభ్యులు వసంతరాయలు అవయవాలను



2 లో

## రాష్ట్రంలో ఇజ్రాయెల్ పారిశ్రామిక క్లస్టర్

పునరుత్పాదక విద్యుత్తు రంగంలో 160 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా కార్యాచరణ అమలు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. యూఏఈకి చెందిన లాక్వా, మజ్దార్ లాంటి కంపెనీలతో పాటు ఏడీబీఏ, ముబాద్లా, ఏడిక్యూ లాంటి ఫండింగ్ సంస్థల ద్వారా పెట్టుబడులకు అవకాశాలున్నాయని వివరించారు. స్పేస్, డ్రోన్ సిటీల్లో యూఏఈ భాగస్వామ్యం వహించాలని కోరారు. చంద్రబాబుతో స్విట్జర్లాండ్ బృందం భేటీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో స్విట్జర్లాండ్ ప్రతినిధి బృందం భేటీ అయ్యింది. ఆ దేశ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి హెలెన్ బడ్లిగర్ ఆర్టిడా, ఆర్థిక వ్యవహారాల ప్రతినిధి అంబాసిడర్ ఆండ్రియా రోలర్, స్విస్ పార్లమెంటు సభ్యుడు నిక్ గగ్గర్ చర్చలు జరిపారు. ఏపీ-స్విట్జర్లాండ్ మధ్య వాణిజ్య సంబంధాలు, ఏపీలో స్విస్ కంపెనీల కార్యకలాపాలు, విస్తరణ తదితర అంశాలపై చర్చించారు. కాగా ఎన్విడియా గ్లోబల్ ఏఐ ఇనిషియేటివ్స్ ఉపాధ్యక్షురాలు కాలిస్టా రెడ్మండ్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. స్టార్టప్‌లను ప్రోత్సహించడంతోపాటు యువతకు నైపుణ్య శిక్షణ ఉపాధి అవకాశాలను అందిస్తూ ఏఐ ఎకోసిస్టమ్‌ను ఏర్పాటుచేసేలా ఏపీ ప్రభుత్వంతో కలసి పని చేస్తున్నట్లు కాలిస్టా రెడ్మండ్ తెలిపారు. అమరావతిలో దేశంలోనే తొలి ఏఐ వర్సిటీ ఏర్పాటుపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. దీనిపై ఇప్పటికే ఏపీతో ఒప్పందం చేసుకున్నట్లు కాలిస్టా తెలిపారు.

## దావోస్ ప్రపంచ ఆర్థిక ఫోరంలో ట్రంప్

అంటూ ఉపన్యాసం ప్రారంభంలో ట్రంప్ ఛలోక్తులు విసిరారు. ఆ వెంటనే అమెరికా సాధిస్తున్న ప్రగతిని వివరిస్తూనే యూరోప్‌పై విమర్శలు గుప్పించారు. యూరప్ సరైన దిశలో వెళ్లడం లేదని తప్పుపట్టారు. అమెరికాకు, యూరోపియన్ యూనియన్‌కు మధ్య విభేదాలకు కారణమవుతున్న గ్రీన్‌లాండ్‌ను ‹బిగ్, బ్యూటిఫుల్ పీస్ ఆఫ్ ఐస్› అని అభివర్ణించారు. అమెరికా మినహా గ్రీన్‌లాండ్‌ను డిఫెండ్ చేయగలిగిన దేశం మరొకటి లేదని, రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా గ్రీన్‌లాండ్‌ను తిరిగి ఇవ్వడం తెలివితక్కువతనమని వ్యాఖ్యానించారు.

## వసంతరాయలు కుటుంబాన్ని పరామర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

దానం చేసి ఐదుగురికి కొత్త జీవితం ఇచ్చారు. అంత బాధలోనూ కుటుంబ సభ్యులు మంచి నిర్ణయం తీసుకున్నందుకు నా ధన్యవాదాలు. నేను స్వయంగా వారితో మాట్లాడి ధైర్యం చెప్పేందుకు వచ్చాను. వారి కుటుంబానికి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అండగా నిలబడ్డారు. ప్రభుత్వ పరంగా కూడా వారికి చేయూతను ఇవ్వాలని కలెక్టర్‌ను కోరాను. వసంతరాయలు బిడ్డకు వినికిడి లోపం ఉన్నందున ఆపరేషన్ ఉచితంగా చేయించేలా చర్యలు తీసుకుంటాం. టీటీడీ ద్వారా ఆస్పత్రిలో చికిత్సకు ఏర్పాట్లు చేస్తాం. నా రాక సందర్భంగా స్వాగతం పలికిన కూటమి నేతలందరికీ ధన్యవాదాలు' అని అన్నారు.

## వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వేడుకలు.!!



**పంపనూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 21 రిపోర్టర్ సి. రాము :** ఈరోజు మాఘమాసం మొదటి వారం సంధర్భంగా పంపనూరుక్షేత్రము లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఉదయం నుండి అర్చనలు, పాలాభిషేకం పంచామృత అభిషేకం, బంగారు కవచసేవ అలంకరణ, పల్లకి సేవ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి , కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమముమరియు విశేషంగా తులసి కళ్యాణం,కోటి దీపోత్సవము,జ్వాలా తోరణం వైభవంగా నిర్వహించారు. భక్తులు అత్యంత అధిక సంఖ్యలో స్వామివారి అభిషేకం మరియు హోమము నందు పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు. మరియు కోటి దీపోత్సవము కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించుటలో సహకరించినటువంటి పోలీసు శాఖ వారికి, పంపనూరు గ్రామ పంచాయితీ పెద్దలకు, సుబ్రహ్మణ్య స్వామి సేవా సమితి సభ్యులకీ, పంపనూరు గ్రామస్థులకు, మండల స్థాయి ఉన్నత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, గ్రామ సచివాలయం సిబ్బందికి, ప్రింట్ మీడియా పాత్రికేయులకు, ఆలయ సిబ్బందికి, సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం తరుపున ఆలయ నిర్వహణ అధికారి బి. బాబు ధన్యవాదములు తెలియజేశారు.







మీడియా మిత్రులందరికీ శుభోదయం. నినిఈరోజు గౌరవనీయులైన పల్నాడు జిల్లా ఎస్పీ గారు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు హెల్మెట్ వినియోగంపై చల్లగుండ్ల అడ్డరోడ్డు వద్ద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అలాగే హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు అపరాధ రుసుముకు బదులు, హెల్మెట్లు కొనుగోలు చేసుకోవాలని సూచించడం జరిగినది.





పల్నాడు జిల్లా సార్ ఉత్తర్వుల మేరకు, సత్తెనపల్లి సార్ ఆదేశాలు మేరకు రోడ్డు ప్రమాదాలలో అధిక సంఖ్యలో బైక్ మీద ప్రయాణించేవారు హెల్మెట్ ధరించనందు వలన ప్రమాదానికి గురై చనిపోవుతున్నారు. అందువలన బైక్ మీద ప్రయాణించే వాహనదారులకు హెల్మెట్ గురించి అవగాహన కల్పించేందుకు సత్తెనపల్లి టౌన్ ూనూ గారి ఆధ్వర్యంలో సత్తెనపల్లి పోలీస్ సిబ్బంది హెల్మెట్ ధరించి బైక్ తో అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది.బైక్ మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెను. హెల్మెట్ లేని వారి మీద చలానా కాకుండా వారు హెల్మెట్ కొనుక్కునే విధంగా ప్రోత్సహించడం జరిగింది.






శ్రీకాళహస్తి ఈ రోజు ఉదయం శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం దేవస్థానం నందు పరమేశ్వరుడిని కుటుంబ సమేతంగా దర్శించి అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినమాజీ మంత్రి వర్యులు శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు మరియు బీజేపీ నాయకులు శ్రీ కోలా ఆనంద్ గారు

## ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో ఎమ్మెల్యే ఏలూరిభేటీ

- ్నరైతుల వద్ద మిగిలి ఉన్న బర్లీ పొగాకు కొనుగోలుకు చేయండి
- మార్టూరు సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని కొనసాగించండి
- వరద కాలువ ఆధునికరణకు చర్యలు చెరువు తీసుకోండి
- ఆర్థిక శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే ఏలూరి




**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్? తో బుధవారం సచివాలయంలోని మంత్రి చాంబర్?లో ఎమ్మెల్యే ఏలూరి భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో రైతుల వద్ద ఇంకా మిగిలి ఉన్న బర్లీ పొగాకు కొనుగోలుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇంకా పంట నిల్వలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కూటమి ప్రభుత్వం నల్లబర్లీ రైతాంగానికి అండగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ప్రభుత్వవే బర్లీ కొనుగోలు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అలాగే మార్టూరు సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యాలయం కొనసాగితే చుట్టుపక్కల మండలాల ప్రజలకు, ఉద్యోగులకు, పెన్షనర్లకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వివరించారు. సబ్ ట్రెజరీ కొనసాగింపుతో ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సేవలు పొందగలరని తెలిపారు.ఇక ప్రతిఏటా వర్షాకాలంలో సమస్యగా మారుతున్న వరద కాలువ ఆధునికరణపై ప్రత్యేకంగా చర్చించారు. వరద నీటితో పంటలు, నివాస ప్రాంతాలు నష్టపోకుండా కాలువలను ఆధునీకీకరించి, చెరువుల అనుసంధానం చేయడం ద్వారా నీటి పారుదల వ్యవస్థను మెరుగు పర్చాల్సిన అవసరం ఉందన్నారు. దీనివల్ల రైతాంగానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఏలూరి చేసిన విజ్ఞప్తులను మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అనకాపల్లి: చంద్రబాబు, మిట్టల్ సమావేశానికి ముహూర్తం ఫిక్స్

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 21,** దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం (ఔజుఖీ) సదస్సులో పాల్గొన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడ స్టీల్ దిగ్గజం లక్ష్మీ మిట్టల్?తో ప్రత్యేక భేటీ చేశారు.రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించడానికి వివిధ పారిశ్రామిక నేతలతో జరుగుతున్న చర్చల క్రమంలో, ఈ సమావేశంలో సీఎం మరియు మిట్టల్ ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ భేటీతో అనకాపల్లిలో మంచి రోజుల కాంక్షలకు దారి తీయబడినట్లుగా సూచనలున్నాయి.అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్?తో సమావేశమై అనకాపల్లిలో ఏర్పాటు చేయనున్న భారీ స్టీల్ ప్లాంట్ పై ప్రణాళికలు సమీక్షించారు. ఈ భేటీలో ఆర్సెల్లార్ మిట్టల్ జజూా ఆదిత్య మిట్టల్, రాష్ట్ర మంత్రులు లోకేష్ మరియు టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. చర్చలలో ప్రాజెక్ట్ యొక్క పురోగతి, ముఖ్యంగా తొలి దశలో సుమారు రూ. 60,000 కోట్ల పెట్టుబడితో ఏర్పడనున్న అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ పై దృష్టి

3లో



# నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలు నిర్ణేతలు భాను ప్రకాష్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలు, నిర్ణేతలని మాగులూరి ఫౌండేషన్ అధినేత,మాగులూరి భానుప్రకాష్ (ఎన్నారై యూఎసచవతీతీచ) బుధవారం అన్నారు . పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం75 తాళ్లూరు, గారపాడు, జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో సమయపాలన, పోటీ ప్రపంచం, ప్రయత్న స్ఫూర్తి, సత్ప్రవర్తన, సామాజిక భాద్యత, అంశాలపై అవగాహన ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలని భాద్యత, క్రమశిక్షణ, పట్టుదల తో చదువుకొని పుట్టి పెరిగిన ప్రాంతానికి, లక్షలాది మందికి స్ఫూర్తిగా నిలవాలి, ఉన్న అవకాశాలను అందిపుచ్చుకొని, ఉన్నత లక్ష్యాలతో, సంపూర్ణ అవగాహనతో, కచ్చితమైన సమాచారంతో విద్యార్థులు జీవన ప్రమాణాలు పెంచుకొని సమాజానికి దిశానిర్దేశం చేయాలని చెప్పారు. తమకంటే చిన్నవారికి ఆదర్శంగా నిలవాలని భాధ్యత గల పౌరుల మేధస్సే సమాజ శ్రేయస్సు అని సాటి వారి గురించి స్పందించే గుణమే నిజమైన నాయకత్వం అని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని ప్రపంచవేదికపై భారతీయులు అన్ని రంగాలలో తమ సత్తా చాటుతూ రాణించటం స్ఫూర్తిగా ఈ తరం విద్యార్థులూ పురోగమించాలన్నారు చివరిగా జై భారత్, జైహింద్ అని భాను అన్నారు

# గుంటూరు: ఎస్పీని కలిసిన మున్సిపల్ కమిషనర్



**క్రైమ్ కౌంటర్ న్యూస్.....గుంటూరు జిల్లా....** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ని గుంటూరు నగర నూతన మున్సిపల్ కమిషనర్ కె. మయూర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీకి మొక్కను అందజేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ కి ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.....


# తెలంగాణ ధాన్యం దిగుమతిని అడ్డుకోవాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి ఓగురి (బుజ్జి) వెంకటేశ్వర్లు



**క్రైం కౌంటర్ కారంపూడ** తెలంగాణ నుంచి గురజాల సరిహద్దులకు ధాన్యం అక్రమంగా దిగుమతి అవుతుండటంతో స్థానిక ధరలు పడిపోతున్నాయని కారంపూడి మండల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తెదేపా పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి ఓగురి (బుజ్జి) వెంకటేశ్వర్లు, కొండపల్లి చిన్న అప్పారావు కలెక్టర్ కృతికా శుక్లాను కలిసి వినతిపత్రం అందజేశారు. పొరుగు రాష్ట్రంలో ముందుగానే కోతలు వస్తుండటంతో, ఆ ధాన్యం ఇక్కడకు రాకుండా సరిహద్దుల్లో నిలువరించాలని కోరారు. స్థానిక రైతుల పంటకు గిట్టుబాటు ధర లభించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లా రైతులకు గిట్టుబాటు ధర లేక ఎంతోమంది పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటనలు ఎన్నో ఉన్నాయని కలెక్టర్ కు తెలిపారు. తెలంగాణ నుండి ధాన్యం కొనుగోలు చేసే రైస్ మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం..??





**పామిడి, క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 21 సి.రాము రిపోర్టర్ :** అనంతపురం జిల్లా పామిడి, బావ సార క్షత్రియ కళ్యాణ మండపం నందు ఈ నెల 25వ తేదీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ మరియు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు.బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల కంటి ఆపరేషన్లకు ఉచితము గా ఆపరేషన్లు చేస్తామని శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు తెలియజేశారు.

# మాల్యాద్రి రెడ్డి దశదినకర్మ లో పాల్గొన్న నాయకులు



**పామూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** కంబాల దిండ గ్రామానికి చెందిన వైఎసచవతీతీచర్ పార్టీ ముఖ్య నాయకులు మాల్యాద్రి రెడ్డి దశదినకర్మ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, టీచర్లకి భాగం అధ్యక్షులు కల్లూరు రామిరెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి లు మల్యాద్రి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండారెడ్డి, శ్రీనివాసులు, రమణయ్య, రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మధుసూదన్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యావేత్త భాను ప్రకాష్ సన్మానించిన ఉపాధ్యాయులు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** విద్యావేత్త, ప్రముఖ ఎన్నారై, మాగులూరి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత, మాగులూరి భాను ప్రకాష్ ను పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, మరియు గారపాడు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా బుధవారం సన్మానించారు . అమెరికా నుండి వచ్చిన ఆయన మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థులకు చదువు పట్ల ఉన్న ఆసక్తిని తెలుసుకుంటున్నారు . ఆయన ఎలా చదువుకొని అమెరికా వెళ్ళాడు విద్యార్థులకు తెలియజేస్తూ తన జీవితం చిన్నప్పటి నుంచి ఎలా చదువుల్లో కొనసాగిందో చెబుతూ కష్టపడి చదివి పైకి రావాలని, తల్లిదండ్రుల కల నెరవేర్చాలని మనం చదువుకొని సాటివారికి సహాయం కూడా అందజేయాలని విద్యార్థులకు చెప్తున్నారు . పేద వర్గాలలో వివిధ దశల్లో డబ్బులు లేని పరిస్థితుల్లో విద్యను కొనసాగించలేని పరిస్థితుల్లో, ఫీజులు చెల్లించలేని పరిస్థితుల్లో, స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆయన సొంత ఖర్చులతో దరిదాపు వందలాదిమంది పేద విద్యార్థులకు ఫీజులు నిమిత్తం సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తూనే ఉన్నారు .

# ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి యం.జగ్గారావు



**క్రైం కౌంటర్ కారంపూడి** యూరియా మరియు ఇతర ఎరువులను అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి యం. జగ్గారావు హెచ్చరించారు. బుధవారం కారంపూడి లోని ఎరువుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. షాపులలోని ఎరువుల భౌతిక నిల్వలు, స్టాక్ రిజిస్టర్ నిల్వలు ఈ పాస్ మెషిన్ లోని నిల్వలను తనిఖీ చేసినారు. ఎరువుల డీలర్లు అందరూ అమ్మిన ఎరువులను వెంటనే ఈ పాస్ మెషిన్ నందు నమోదు చేయాలనీ తెలిపినారు. ఎట్టిపరిస్థితులలో నిర్లక్ష్యం వహించరాదనీ తెలిపినారు. ఎరువులను అధిక ధరలకు అమ్మినా మరియు ఈ పాస్ మెషిన్ నిల్వలలో వ్యత్యాశం ఉన్నా ఎరువుల లైసెన్సలను వెంటనే సస్పెండ్ చెస్తామని డీల్లర్లను హెచ్చరించారు. కారంపూడి మండలంలో తగినన్ని యూరియా మరియు ఇతర ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతులు ఎవరు తొందరపడి అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, అదేవిధంగా సరిపడా ఎరువుల సరఫరా జరుగుతుందని తెలియజేశారు. రబీ పంటలను సాగుచేసిన రైతులందరు విధిగా మీ గ్రామాలలో ఉన్నటువంటి రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలసిందిగా కోరారు. కారంపూడి మండలంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించి, గ్రామ వ్యవసాయ సహాయకులకు పలు సలహాలు, సూచనలను తెలియచేసి, గ్రామాలలో సాగుచేసిన పంటలను 100 శాతం త్వరగా ఈ-పంట నమోదు పూర్తి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, పిడుగురాళ్ల బి.శ్రీ కృష్ణదేవరాయలు మరియు స్థానిక వ్యవసాయ అధికారి పి. నరసింహారావు పాల్గొన్నారు.

సారించబడింది.ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అనుమతుల పరిణామాలు, భూసేకరణ అంశాలను లక్ష్మీ మిట్టల్ సమక్షంలో అధికారులు సమీక్షించారు. ఈ క్రమంలో, ఫిబ్రవరి 15లోకి అనుమతులు, భూసేకరణ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆ తేదీ తర్వాతే అనకాపల్లిలో ప్లాంట్ నిర్మాణం ప్రారంభించాలని నిర్ణయించారు. సీఎం చెప్పారు, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ కోసం అవసరమైన అన్ని సహకారాలు, అనుమతులలో ఏ విధమైన జాప్యం కలగనిచ్చువద్దని స్పష్టం చేశారు.అదనంగా, ప్రభుత్వం తక్షణమే కేంద్రం నుండి అవసరమైన అనుమతులు పొందేలా మంత్రి లోకేష్, టీజీ భరత్ పర్యవేక్షణలో చర్యలు చేపట్టేలా సూచించారు. ఆదిత్య మిట్టల్ తెలిపిన వివరాల ప్రకారం, మంత్రి లోకేష్ ప్లాంట్ నిర్మాణం అంశాన్ని క్రమానుగతంగా పర్యవేక్షిస్తున్నారు. చంద్రబాబు నాయుడు ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ రంగాల్లో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనకు సంబంధించి లక్ష్మీ మిట్టల్?కు పూర్తి వివరాలు అందించారు.

# ఇంట్లో ఒకరు చదువుకున్న వాళ్ల స్థితిగతులే మారిపోతాయి భాను





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ఇంట్లో ఒకళ్ళు చదువుకున్న వారి స్థితిగతులే మారిపోతాయని ప్రముఖ ఎన్నారై విద్యావేత్త మాగులూరి ఫౌండేషన్ అధినేత మాగులూరి భాను ప్రకాష్ బుధవారం అన్నారు . చదువుకూ మొదటిగా ప్రాధాన్యత ఇచ్చే ఆయన ఎంత కష్టపడి పైకి వచ్చానో తెలియజేశారు . జీవితంలో కష్టాలు చూసిన ఆయన సొంత స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించి మెరిట్ ఉండి ఎంతోమంది చదువుకోవడానికి ఫీజులు కట్టలేని అన్ని వర్గాల పేద విద్యార్థులకు సంవత్సరంల తరబడి మాగులూరి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించి పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఆర్థిక సహాయం అందిస్తూనే ఉన్నారు . ఆయన అమెరికా నుండి సంక్రాంతి పండుగకి పెదకూరపాడు మండలం హుస్సేనగరం సొంత గ్రామానికి వచ్చి నుండి వారి ఇంటి వద్దకి జనం తెంపులేదు అయ్యా మా పిల్ల గాడికి ఫీజు కావాలని, లాప్టాప్ కావాలని, గ్రామాలలో కూర్చోవడానికి బెంచీలు కావాలని, అయ్యా ఇంట్లో జరగట్లేదని, హాస్పిటల్ ఖర్చులు కావాలని, ప్రతి ఒక్క సమస్య ఆయన ముందుంటుంది ఆయన కాదనకుండా ధర్మదాతగా ఉన్నదాంట్లో అందరికీ సహాయం చేస్తూ పెదకూరపాడు నియోజకవర్గ వ్యాప్తంగా పల్నాడు జిల్లాలో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారు ఆయన చల్లగా ఉండాలని దేవుడు మరింత ఐశ్వర్యాన్ని ఆయనకి దయచేయాలని ప్రజలు అంటున్నారు

# భోజన శాలను ప్రారంభించిన అధికారులు నాయకులు







**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** మాదిపాడు గ్రామంలో జడ్పీహెచవతీతీచస్ స్కూల్ నందు స్నేహ హస్తల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన భోజనశాలను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎంపీడీవో , అచ్చంపేట ఎంపీపీ భూక్య స్వర్ణ భాయ్, రమేష్ , అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ నందిగాం ఆశీర్వాదం , చెరుకుంపాలెం భద్రయ్య , జడ్పీహెచవతీతీచస్ స్కూల్ చైర్మన్ మాతంగి కుమార్ , కొలగని రత్న కుమారి , మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు మరి అదే విధంగా ఎంపీపీ భూక్యా స్వర్ణాభాయి రమేష్ , మరియు చెరుకుంపాలెం భద్రయ్య ని శాలువాతో సన్మానించడం జరిగింది

# దావోస్ లో సీఎం చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ కీలక భేటీ




**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 21,** ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తలమునకలై ఉన్నారు. దావోస్ పర్యటన మూడో రోజున ఆయన ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక దిగ్గజాలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తీసుకురావడమే లక్ష్యంగా జరిపిన ఈ చర్చలు ఫలవంతమయ్యాయి. ముఖ్యంగా ఉక్కు, పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి కీలక రంగాల్లో పెట్టుబడులకు మార్గం సుగమం అయింది.దావోస్ లోని ఏపీ లాంజ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్ సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లాలో అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ నిర్మించ తలపెట్టిన భారీ ఉక్కు కర్మాగారం పురోగతిపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. తొలి దశలోనే దాదాపు రూ. 60 వేల కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి వివిధ దశల్లో ఉన్న అనుమతులు, భూసేకరణ వంటి అంశాలపై లక్ష్మీ మిట్టల్ సమక్షంలోనే సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 15వ తేదీలోగా అన్ని అనుమతులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి జాప్యం ఉండదని, అవసరమైతే ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి అనుమతులు సాధించాలని మంత్రులకు సీఎం సూచించారు. ప్లాంట్ పురోగతిని మంత్రి లోకేశ్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఆదిత్య మిట్టల్ ఈ సందర్భంగా ప్రశంసించారు.ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థ 'తమారా లీజర్' సీఈవో సృష్టి శిబులాల్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. పర్యాటక రంగ ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించామని, పెట్టుబడులకు ఏపీ ఇప్పుడు పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోనూ, కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లోనూ అద్భుతమైన టూరిజం కేంద్రాలను అభివృద్ధి చేయవచ్చని సూచించారు. రాష్ట్రంలోని ప్రతీ పర్యాటక ప్రాంతానికి రోడ్లు, విమానాశ్రయాల కనెక్టివిటీ ఉందని, హోటల్ రంగానికి తమ ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు. పర్యాటకం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడటంతో పాటు, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని సీఎం వివరించారు.ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై తమారా లీజర్ సంస్థ సానుకూలంగా స్పందించింది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పర్యావరణ హితమైన 'ఎకో-టూరిజం' పార్కులు ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్నం సహా ఇతర ప్రాంతాల్లో 'హోమ్ స్టే' ప్రాజెక్టులు చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. 'కమ్యూనిటీ ఫస్ట్' అనే నినాదంతో గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, వారిని కూడా ఈ ప్రాజెక్టులలో భాగస్వాములను చేస్తామని సీఎంకు వివరించారు. సరైన ప్రతిపాదనలతో వస్తే పూర్తి సహకారం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.టెక్నాలజీ రంగంలోనూ ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు రాజ్ వట్టికూటి, సీఈవో స్కాట్ శాండ్షుఫెర్ తో సీఎం చర్చలు జరిపారు. ఇప్పటికే వట్టికూటి ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమరావతిలో ఏఐ అకాడెమీ ద్వారా యువతకు శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా విస్తరించి, మరింత మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సీఎం ప్రతిపాదించారు. విశాఖపట్నం మధురవాడలోని ఐటీ సెజ్ లో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని కాలిబో సంస్థను చంద్రబాబు ఆహ్వానించారు

# దావోస్ వేదికగా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు

**రాష్ట్రం గురించి ప్రపంచ పారిశ్రామిక రంగం చర్చ**
**మాది పరిశ్రమల స్నేహపూర్వక ప్రభుత్వం**
**'ఈజ్ ఆఫ్' నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్**
**పెట్టుబడులతో వచ్చినవారికి తక్షణమే అనుమతులు**
**విశాఖకు గూగుల్ రాక గొప్ప ముందడుగు**
**మంత్రి లోకేశ్ చొరవతో సాధించగలిగాం**
**సంస్కరణలతోనే యువతకు ఉపాధి: సీఎం**
**అంతర్జాతీయ మీడియాతో బాబు మాటామంతీ**




అమరావతి, జనవరి 21 పెట్టుబడుల ఆకర్షణకు, నూతన ఆవిష్కరణలకు దావోస్ అద్భుత వేదిక అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దావోస్ పర్యటనలో మూడో రోజు బుధవారం ఆయన అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, ప్రభుత్వ పాలసీల గురించి వివరించారు. గతంలో ఉమ్మడి ఏపీని, ప్రస్తుత విభజిత ఆంధ్రప్రదేశ్‌ను బ్రాండింగ్ చేసేందుకు ప్రపంచ ఆర్థిక సదస్సును తాను వేదికగా ఉపయోగించుకుంటున్నానని అన్నారు. "రా(ష్ట్రానికి బ్రాండింగ్ వస్తే పెట్టుబడులు వస్తాయి. పెట్టుబడులు వస్తే అభివృద్ధి జరుగుతుంది. అభివృద్ధి జరిగితే పేదలకు సంక్షేమం అందించవచ్చు. సింగపూర్ మాజీ అధ్యక్షుడు లీ క్వాన్ యూ , మలేషియా మాజీ అధ్యక్షుడు మహాతీర్ మహ్మద్ నాకు స్ఫూర్తి. పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇవ్వడంతో పాటు ఉత్పత్తి వేగంగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖకు గూగుల్ కంపెనీ రాక రా(ష్ట్రాభివృద్ధిలో గొప్ప ముందడుగు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలోఅప్ వల్లే ఈ పెట్టుబడులు సాధించగలిగాం. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే గూగుల్ పెట్టుబడులపై లోకేశ్ సంప్రదింపులు ప్రారంభించారు. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయి. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నాం. టెక్నాలజీ, టెలికాం, విద్యుత్తు, ఏవియేషన్, నేషనల్ హైవేస్ రంగాల్లో చేపట్టిన సంస్కరణలతో దేశ దశా దిశా మారిపోయింది. 30 ఏళ్ల కిందట దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయి. నేడు ప్రతి రంగంలోనూ దేశం అద్భుత పురోగతి సాధిస్తోంది. అప్పుడూ ఇప్పుడూ సంస్కరణలను అందిపుచ్చుకుంటున్నాం. ఈ సంస్కరణలే రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పిస్తున్నాయి" అని చంద్రబాబు అన్నారు.

భవిష్యత్తు నగరంగా అమరావతి

"రాజధాని నిర్మాణం ఒక అవకాశంగా భావిస్తున్నా. ఒక అద్భుతమైన ప్రణాళికతో రాజధాని నిర్మాణం జరుగుతోంది. అమరావతి భవిష్యత్తు నగరంగా ఉంటుంది. టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నాం. టూరిజం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. రాష్ట్రంలో అద్భుతమైన పర్యాటక కేంద్రాలున్నాయి. చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారత దేశానికి ఒక గొప్ప అవకాశంగా అందుతోంది. దీనిని ఒక వరంగా మలచుకుంటున్నాం. సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ భారత దేశానికి ఇప్పుడు బలమైన ఆస్తి. ఒకప్పుడు భారత దేశంలో ఎలకా(్ట్రనిక్స్ వస్తువులు దిగుమతి చేసుకునేవారు. ఇప్పుడు ఎగుమతులు చేసే స్థాయికి ఎదిగాం. గతంలో డబుల్ గ్రోత్ అంటే నమ్మలేదు.. ఇప్పుడు నిజమైంది" అని చంద్రబాబు అన్నారు.

# రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి కృషి రోడ్‌మ్యాప్

అమరావతి, జనవరి 21( ఏపీలో రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్రం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. సీఎం చంద్రబాబు విజ్ఞప్తి మేరకు రాష్ట్ర స్థూల విలువ జోడింపులో 15 శాతం వృద్ధి లక్ష్యంగా కేంద్ర మంత్రి శివరాజ్?సింగ్? చౌహాన్? 'కృషి రోడ్? మ్యాప్?(వ్యవసాయ ప్రణాళిక)' కమిటీని ఏర్పాటు చేశారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ జాయింట్? సెక్రటరీ సంజయ్?కుమార్? అగర్వాల్? కన్వీనర్?గా కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ, ఉద్యాన శాఖల చెందిన ఐఏఎచవతీతీచ?సలు, రీసెర్చ్? హెడ్?లతో కలిపి 13 మంది కమిటీలో ఉన్నారు. కమిటీ తొలి సమావేశం బుధవారం మంగళగిరిలోని వ్యవసాయ శాఖ డైరెక్టరేట్?లో జరిగింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీ రాజశేఖర్? మాట్లాడుతూ.. 'రాయలసీమను గ్లోబల్? హార్టీకల్చర్? హబ్?గా తయారు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. వ్యవసాయ ఆధారిత వ్యవస్థ నుంచి ఉద్యాన ఆధారిత వ్యవస్థగా మార్పు సాధించనున్నాం' అని తెలిపారు. దీనిపై కమిటీ కన్వీనర్? సంజయ్? కుమార్? మాట్లాడుతూ... 'సీఎం ఆశయాలకు అనుగుణంగా ఏపీలో వ్యవసాయ అభివృద్ధికి కేంద్రం తోడ్పాటుకు కమిటీ అన్ని విధాలా సహకరిస్తుంది. విలువ ఆధారిత పంటల సాగు, కేంద్ర-రాష్ట్ర పథకాల అమలుకు అధికారుల సమన్వయం అత్యంత కీలకం' అని పేర్కొన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖల ప్రగతి, జీవీఏ, రైతుకు నికరాదాయం పెంపుదల అవకాశాలపై కేంద్ర కమిటీకి రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్? మనజీర్? జిలానీ పవర్?పాయింట్? ప్రజెంటేషన్? ఇచ్చారు. అనంతరం గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలంలో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఈ కమిటీ... గురువారం ఏలూరు జిల్లాలో పర్యటించనుంది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road. Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.